# నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-అన్నదాతల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
-కాలువల నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి
-బుద్ధారం, గణపసముద్రం రిజర్వాయర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
-నీటిపారుదల శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి




**వనపర్తి ఆగస్టు 24 (చైతన్య గళం):** జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నదాతలు ఏదైనా సమస్య తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే ఆ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం చేపట్టే, గతంలో చేపట్టిన కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కర్నె తాండ లిఫ్ట్ కు సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గణపురం మండలం మామిడిమడ గ్రామ నేరేడు చెరువు పనులను వేగవంతం చేయాలన్నారు. మామిడి మాడ గ్రామానికి చూడాలన్నారు. కెనాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్లు కాలువలు పై బ్రిడ్జి నిర్మాణాల ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేయలన్నారు. D8, D2, MJ3, ఖాన్ చెరువు పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రేవల్లి మండలం తలుపునూరు తాండ 6A రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు. p j p పంటకాలను ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్క పరచాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. బిఈ కార్యక్రమంలో ee మధుసూదన్, de లు, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అర్హతతో హెచ్ సి ఎల్ లో ఉద్యోగాలు

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



**వనపర్తి ఆగస్టు 24 (చైతన్య గళం):** హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు 2022/23/24లో Bi.P.C/H.E.C/C.E.C ఒకేషనల్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈనెల 29న వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. వివరాలకు 8317638406 సంప్రదించాలన్నారు. సంప్రదించాలన్నారు

# నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ఆగస్టు 24 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ శనివారం జిల్లా కోర్ట్ డ్యూటీ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని కలిగించాలని చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

# సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్



**కడ్తాల్ ఆగస్టు 24 (చైతన్య గళం):** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యసిద్ధి కోసం కష్టపడి ఇష్టంతో విద్య నభ్యసించాలని సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అంకితభావం, క్రమశిక్షణను అలవర్చుకుంటే తప్పకుండా విజయం సాధిస్తారని తన అభిమతాన్ని వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్రీడా వస్తువుల కోసం పదివేల రూపాయలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని, ఆశయాన్ని ఎంచుకోవాలని, దాని సాధన కోసం చదువుపై పట్టు సాధించి సులువుగా విజయం సాధించాలని సూచించారు. కార్యక్ర మంలో ఫిజికల్ డైరెక్టర్ సాబేర్, ఉపాధ్యాయు బృందం, జనార్ధన్ గౌడ్, రాఘవేందర్, స్వరూప ,రమేష్ ,మంజుల, వినోద్ ,శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరు

-కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్



**ఆమనగల్లు ఆగస్టు 24 (చైతన్య గళం):** రాజకీయ లబ్ధి కోసమే రైతుల ధర్నాల పేరుతో. బి.ఆర్.ఎస్ పార్టీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నాయణరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ శనివారం విమర్శించారు పది సంవత్సరాలు రైతులను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు వారిపై ధర్నాలు. రాస్తారోకోలు పేరిట నీరు కారుస్తున్నరాని అన్నారు రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీని కల్పించిన రైతు బంధావుడు సీఎం రేవంత్ రెడ్డి పై అనవసరమైన ఆరోపణలను కల్వకుర్తి లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ . మాజీ మంత్రి కే.టి.ఆర్ చేవెళ్లలో ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రజలకు, రైతులకు వాస్తవాలు ఏమిటో బాగా తెలుసునని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించి బి.ఆర్.ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**ఆమనగల్ ఆగస్టు 24 (చైతన్య గళం):** ఆమనగల్ పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వందమందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు గోపిక మరియు శ్రీకృష్ణుని వేషధారణలో చాలా చక్కగా అలంకృతులై వచ్చి ఉట్ల కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చుక్కల్లాజి గౌడ్. కరస్పాండెంట్ సుజాత సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ సావిత్రి, ఉపాధ్యాయులు శర్మ , చెన్నయ్య , హైమావతి, శ్రీజన్య,మమత, తేజ, అలేఖ్య, మధు శ్రీ యాదయ్య, శ్రీశైలం, లక్ష్మి, మేఘన స్వప్న ,సాయి ప్రియ, రాజేశ్వరి నందిని అనూష తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవ కమిటీకి 40000/రు” అందజేసిన దశరథ్ నాయక్, గంప వేంకటేశ్,

**కడ్తాల్ ఆగస్టు 24 (చైతన్ గళం):** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామదేవత పోచమ్మ ,మైసమ్మ, కాటమయ్య వివిధ కుల దేవతల యొక్క బోనాల మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేసారు. గ్రామంలో శనివారం కాటమయ్య బోనాలు ,25న ఆదివారం కుల దేవతలైన పెద్దమ్మ, బీరప్ప, ఈదమ్మ, ఈదమ్మ మాదెల్ స్వామి వార్ల బోనాలు. 26న సోమవారం గ్రామ దేవతైన పోచమ్మతల్లి బోనాలు,27న మంగళవారం రేణుకఎల్లమ్మ బోనాలు జరగనున్నట్లు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ గంప వేంకటేశ్ గుప్తా, రాధా



కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్, మాట్లాడుతు బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి ప్రతీకలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటే ప్రధాన పండగల్లో ఒకటైన బోనాల ఉత్సవాలు రాజకీయాలకతీతంగా, అందరము కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా కడ్తల్ మండల కేంద్రంలో నిర్వహించే పోచమ్మ బోనాల ఏర్పాట్ల కోసం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నుండి 30000,రు” రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి 10000, రు”తమ వంతుగా పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్యం యాదవ్, నిర్వాహక సభ్యులు మలె మల్లేష్ గౌడ్, చేగురి వెంకటేష్, మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్, మహేష్, ప్రతాప్ రెడ్డి, టిక్ లాల్ నాయక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనూస్ అకాడమీ హై స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

-ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్



**వనపర్తి ఆగస్టు 28 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హై స్కూల్ లో శనివారం శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ వెంగళ్రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ అనుజ్ఞ రెడ్డి, కరస్పాండెంట్ అరుణ రెడ్డి, వైస్ చైర్మన్ స్వాతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణా లో జరిగే ప్రతి పండుగ ను విద్యార్థులకు తెలియ పరిచే విధంగా పాఠశాల లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,ప్రతి పండుగ యొక్క విశిష్టత ను చిన్నారులకు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కొంతమంది చిన్నారులు నెమలి పించం ధరించి పిల్లన గ్రోవి తో శ్రీ కృష్ణుని వేషధారణ తో అందరినీ ఆకట్టుకొనగా మరికొంత మంది చిన్నారులు గోపిక వేషధారణ తో కోలాటం వేస్తూ నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల పై విద్యార్థులకు అవగాహన..

**వెల్దండ ఆగస్టు 24 (చైతన్య గళం):** ప్రతి విద్యార్థి భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని ఏఈవో గణేష్ అన్నారు . కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠశాల భూసార ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో గణేష్ మాట్లాడుతూ.. భూసార పరీక్షలు చేసి ఆ నేల స్వభావాన్ని గుర్తించాలన్నారు. నేల స్వభావాన్ని గుర్తించి ఆ నేలలో పంటలను సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో భూసార పరీక్ష నిమిత్తం మట్టి




నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారు , పాఠశాల ఉపాధ్యాయులు యదగిరి , అమర్ సింగ్ , దానయ్య , జనియర్ అసిస్టెంట్ శివ విద్యార్థులు పాల్గొన్నారు.

